అడల్ట్స్ ఓన్లీ కథ

A

# లవ్ సెక్స్

సాత్విక

సాయం సంధ్యా సమయం.

సూర్యుడు మబ్బుల చాటున దాగి పశ్చిమాకాశ సుందరితో సరసాలాడుకుంటున్నాడు. పిల్లగాలి కన్నెపిల్లల పయ్యెదల మీదికి వీస్తూ వాటి పైటలు తొలగిపోతూంటే చూసి కొంటెగా నవ్వుకుంటోంది. ఎంతోకాలంగా విరహ వేదనను అనుభవించి అప్పుడే కలుసుకున్న ప్రేయసీ ప్రియుల్లా చీకటి వెలుగులు గాఢంగా పెనవేసుకుంటున్నాయి.

ఎలక్ట్రానిక్స్‌లో ఇంజనీరింగ్ చేస్తూ క్లాస్‌మేట్సయిన వినోద్, శ్రీధర్లు మేడమీద చల్లగాలికి కూచుని ప్లేబోయ్ జోక్స్ చెప్పుకుని నవ్వుకుంటున్నారు. కాలేజ్ హాస్టల్లో వుంటున్న వినోద్ మొదటిసారిగా శ్రీధర్ ఆహ్వానాన్నందుకుని నాల్గింటికొచ్చేడు ఆ సాయంకాలం. గత మూడేళ్ళనుంచీ ఒకే క్లాసులో చదువుకుంటున్నా వారి స్నేహం మాత్రం ఇప్పుడిప్పుడే బలపడుతోంది.

శ్రీధర్‌తో మాట్లాడుతూనే ఎదురింటి టెర్రస్‌పై దృశ్యాన్ని గమనించిన వినోద్ కళ్ళు ఆశ్చర్యంతో ప్రకాశించాయి. ఆ అద్భుత దృశ్యం నుండి కొన్ని నిమిషాలు తన దృష్టిని మరల్చలేక విస్మయానందాలతో చూస్తుండిపోయాడు.

ఐదున్నరడుగుల ఓ అందాల రాశి ఈవినింగ్ ఎక్సర్‌సైజ్ చేస్తోందక్కడ. అథ్లెట్స్ ధరించే బ్లాక్ నిక్కరు, టైట్‌గా వున్న వైట్ బనియన్ ఆమె అందచందాలను ఏమాత్రం దాచలేక పోగా, ఒంటిని బిగుతుగా అతుక్కుని ఆమె ఒంపుసొంపుల్ని మరింత అపురూపంగా ప్రదర్శిస్తున్నాయి.

నుదురుపై నుండి రిబ్బన్‌తో కట్టి స్వేచ్ఛగా వదలివేయబడిన నల్లటి పొడుగాటి కురులు పిల్లగాలికి అందమైన తెల్లటి కోలమొహం మీదికి పడుతూ ఆమె ముఖ సౌందర్యాన్ని మరింత పెంచుతున్నాయి.

పొడుగాటి మెడ క్రిందుగా ఉన్నతంగా ఎదిగిన గుండ్రటి వక్షోజాలు బనియన్లోంచి ప్రస్ఫుటంగా కనిపిస్తున్న నల్లటి బ్రాలో ఇమడలేక సూటిగా ముందుకు చొచ్చుకుని వచ్చి రెచ్చగొడుతున్నాయి. విభిన్న దిశలో ఏపుగా పెరిగిన ఆమె అందాల మధ్య సన్నటి నడుము కనీ కనిపించనట్టు దోబూచులాడుతోంది. మరీ పొట్టిగా వుండి బిగుతుగా వున్న నల్లటి నిక్కరు నుండి పాలపొంగుల్లా క్రిందికి విస్తరించిన తెల్లటి ఊరువులు. ఆ బిగుతుల్లో తన ఉనికిని ఏమాత్రం దాచుకోలేక పోతున్న బలమైన జఘన భాగం... ఎవ్వరి



కైనా మతిని పోగొట్టేలా వున్నాయి.

“రేయ్! ఎవర్రా ఆ సూపర్ గాళ్?” ఁ ందాలను కళ్ళతోనే విందుగా ఆరగిస్తూ స్నేహితుడ్ని అడిగేడు వినోద్.

“సూపర్ గర్ల్ కాదురా! నా గర్ల్‌ఫ్రెం సంగీత” శ్రీధర్ మాటలకు ఉలిక్కిపడి మరుక్షణం గిల్టీగా ఫీలై అటునుండి చూ ‌ఋ మరల్చి..

“రియల్లీ?” అన్నాడు వినోద్ కాస్త ఆ ‌ర్యంగా.

అంత అందమైన అమ్మాయి... నల్లగా రివటగా వున్న శ్రీధర్‌కు గర్ల్‌ఫ్రెండ్ అంటే నమ్మలేకపోయాడు వినోద్.

“షి ఈజ్ మై హార్ట్ బీట్. ఇంకా వివ ంగా చెప్పాలంటే ఇంతసేపూ నువ్వు సర్‌ప్రైజ్ అయి చూసిన ఆ అమ్మాయి అంద ందాలనూ, ఒంపుసొంపులను ఎంజాయ్ చేసిన అదృష్టవంతుడ్ని కూడా” ఏమాత్ర సంకోచం లేకుండా నవ్వుతూ చెబుతున్న శ్రీధర్ మాటలకు జీవితంలో మొదటిసా గా ఓ అమ్మాయి విషయంలో మరో మగాడి గురించి జలసీగా ఫీలయ్యాడు ః నోద్.

ఏమాత్రం అందంగా లేని శ్రీధర్‌ను ఁ ంత అపురూప సౌందర్యవతి ప్రేమించి తన సర్వస్వాన్ని అర్పించిందంటే నమ్మశక్యం ం లేదు వినోద్‌కు. లవ్ ఈజ్ బ్లైండ్ అంటే ఇదే కాబోలు అనుకున్నాడు మనసులో.

స్నేహితులిద్దరూ మాట్లాడుకుంటుం గానే ఆ అమ్మాయి ఎక్సర్‌సైజులు చేయడం ముగించి టెర్రస్ పైనుంచి మెట్లుదిగి వం య్యారంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది ఇంట్లోకి. వెనుదిరిగిన ఆ అమ్మాయి ఒం ‌సొంపులను క్రీగంట చూశాడు వినోద్. ఆ రాత్రి హాస్టల్ రూమ్‌లో టెక్స్ట్ బుక్స్‌ను తిరగేస్తున్న వినోద్ మనసు ఎంత ప్రయత్నించినా అ ‌రాలపై నిలవడం లేదు. కణంలోని న్యూక్లియస్ చుట్టూ ఎ ‌క్ట్రానులు తిరిగి నట్టు, అతని మనసు ఆ సాయంకాలం ః ‌సిన అద్భు తమైన దృశ్యం చుట్టే పరిభ్రమించసాగిం .

అతని మనసు అల్లకల్లోలమవడానికి కారణం సంగీత అద్భుత సౌందర్యమొక్కటే కాదు. ఎండిన నల్లపొగాకులా వుండే శ్రీధర్‌కు శాండల్ ఉడ్ సోప్‌లా వున్న సంగీత ఎలా దక్కివుంటు దన్న విష యానికి ఎంత లాజికల్‌గా ఆలోచించినా సమా ధానం దొరకడం లేదు వినోద్ మనసుక. పోనీ శ్రీధర్ ఇంటలిజెన్స్‌ను చూసి ప్రేమించి వుంటు ‌ంది అనుకుందా మనుకుంటే అతడంత తెలివైనవాడూ కా ‌పోయే! ఎమ్‌సెట్‌లో ఇరవై వేల పైబడికు ర్యాంకుకు నోచుక ‌ వెయిటింగ్ లిస్ట్ లాస్ట్ బ్యాచ్ అడ్మిషన్స్‌లో సీటు తెచ్చుకుని ఇం ‌జినీరింగ్‌లో జాయినయిన యావ రేజ్ స్టూడెంట్ శ్రీధర్.

దృఢమైన శరీరంతో ఆకర్షణీయంగా వుండే వినోద్ మనసు సహజ మైన అసూయతో సతమతమవుతోంది. ఎప్పుడూ చదువుమీదే దృష్టిని కేంద్రీకరించడం వల్ల అమ్మాయిలతో స్నే హం చేయడానికంతగా ఆసక్తి చూపలేదతడు. ఐదువందల లోప ఎమ్‌సెట్ ర్యాంకుతో ఇంజ నీరింగ్‌లో చేరి ఫ్రెండ్స్‌లో మంచి ఇంటె ‌లిజెంట్‌గా పేరుతెచ్చుకు న్నాడు. అందం, తెలివితేటలు పుష్కలం వున్నా, ఇంతవరకూ జీవి తంలో ఏ అమ్మాయి ప్రేమకోసం అతడు ప్రయత్నించలేదు. అడపా దడపా కొంతమంది అమ్మాయి అతనివెంట పడినా బిడియంతో తప్పించుకు తిరిగేవ ‌ాడు.

పుస్తకాలను మూసేసి లైట్లార్పి పడు కోడానికి ప్రయత్నించాడు వినోద్. కానీ ఆలోచనలతో నిద్ర రావడం లేదు. జీవితంలో మొదటిసారిగా అతని మనసు అమ్మాయిల గురించీ, ప్రేమ గురించీ తీవ్రంగా ఆలోచిస్తోంది. శ్రీధర్ లాంటి అగ్లీ గయ్స్‌కే సంగీత లాంటి అంద మైన గర్ల్‌ఫ్రెండ్స్ వున్నపుడు తనలాంటి హాండ్సమ్ అండ్ ఇంటెలిజెంట్ బాయ్‌కి గర్ల్ ఫ్రెండ్ లేకపోవడం అవమానంగా తోస్తోందతనికి.

సంగీత నగ్నదేహాన్ని శ్రీధర్ పెనవేసుకుపోయి అణువణువునా ముద్దాడుతున్నట్టు కలగని, ఉలిక్కిపడి నిద్రనుండి మేల్కొని బెడ్‌మీద లేచి కూర్చున్నాడు వినోద్. ఆ రాత్రి మరిక నిద్రపట్టలేదతనికి. ఆలోచనలు మెదడును తొలచి వేస్తున్నాయ్. జీవి తంలో మొదటిసారిగా అతని మనసు, తనువు ప్రేమలోని మాధుర్యాన్ని గ్రోలడం కోసం... స్త్రీ స్పర్శలోని అపురూపమైన స్వర్గాన్ని చవిచూడడం కోసం ఆరాటపడసా గేయి.

ఎప్పుడూ లేనిది ఆరోజు సాయంకాలం జరిగిన చిన్న సంఘటనతో ఎందుకు తన మనసిలా పరిపరివిధాలా పోతోందో అర్థం కాలేదతనికి. ఆ సాయం సంధ్యా కాంతిలో చూసిన సంగీత అర్ధనగ్న సౌందర్యం, కొద్దిక్షణాల క్రితం కలలో చూసిన ఆమె సుందర నగ్నరూపం మరీ మరీ గుర్తొచ్చి శరీరం, మనసు వాంఛతో రగిలిపోసా గేయి. యవ్వనంలోని తొలివలపు ఊహలతో ఆ రాత్రి శివరాత్రే అయిందతనికి.

★ ★ ★

కాలేజ్‌లో వినోద్, మహేష్‌లు బెస్ట్‌ఫ్రెండ్స్. వినోద్‌లాగే మహేష్ కూడా బ్రిలి యంట్ స్టూడెంట్. క్లాస్‌లో మహేష్, వినోద్‌లిద్దరూ ఫ్రంట్ బెంచ్ స్టూడెంట్స్. ఒక్క క్లాసు కూడా మిస్‌కాకుండా శ్రద్ధగా లెసన్స్ వినడం, లెక్చరర్స్ చెప్పే ఇంపార్టెంట్ పాయింట్స్‌ను నోట్ చేసుకోవడం, లీజర్ అవర్స్‌లో టైం వేస్ట్ చేయకుండా లైబ్ర రీకి వెళ్లి బుక్స్ రిఫర్ చేసి నోట్స్ తయారు చేసుకోవడం, వీలైనపుడు మహేష్ ఇంట్లోనో లేక హాస్టల్లోని వినోద్ రూమ్‌లోనో కంబైండ్ స్టడీ చేయడం... ఇలా అన్ని విషయాల్లోనూ కలిసి మెలిగేవారిద్దరూ.

కానీ... ఈమధ్య వినోద్ ప్రవర్తనలో చాలా మార్పులు రావడం గమనించి చాలా ఆశ్చర్యపో యాడు మహేష్. ఇంతకుముందులా కాకుండా కాలేజీకి కాస్త ఎక్కువగా ముస్తాబై వస్తున్నాడు వినోద్. అడపా దడపా క్లాసులెగ్గొట్టి కాలేజ్ క్యాంటీ న్‌లో ఫ్రెండ్స్‌తో గడపడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంతకుముందు అమ్మాయిలను చూస్తే బిడియపడే వాడు. కానీ ఇప్పుడు ఏదో వంకతో అమ్మాయిలతో మాట్లా డ్డానికి ప్రయత్నిస్తున్నాడు. క్లాస్‌లో కూడా ఫ్రంట్ బెంచ్‌లో తన పక్కన కాకుండా గర్ల్స్‌కు దగ్గరగా వుంటున్న బెంచీమీద కూర్చుంటున్నాడు.

ఆరోజు లీజర్ అవర్‌లో ఇద్దరూ కలుసుకున్న పుడు వినోద్‌ను నవ్వుతూనే అడిగాడు మహేష్ “ఈమధ్య నీలో చాలా మార్పు వస్తోంది. కొంప ముంచి ఏ అమ్మాయినైనా లవ్ చేయడం

## పాపులారిటీ

‘ఆప్ ముఝే అచ్ఛే లగ్నే లగే’ ఫ్లాప్ తర్వాత అమీషాని కదిలిస్తే ఏవేవో కథలు చెబుతోంది. ‘హృతిక్, నేను చాలా బాగా చేశాం. సినిమా ఫ్లాప్ అయినా మాది హిట్ జంటే. ఇండస్ట్రీలో మాకున్నంత పాపులారిటీ వేరెవరికైనా ఉందా?’ అంటూ సొంత డబ్బాలు కొట్టుకుంటోంది.

-ప్రియ



మొదలెట్టేవా?" అని.

తన ప్రవర్తనలోని మార్పును మహేష్ కనిపెట్టినందుకు కాస్త సిగ్గుపడ్డాడు వినోద్. "అబ్బే! అలాంటిదేమీ లేదురా. ఎప్పుడూ చదువులోనే నిమగ్నమవడం కాకుండా కాస్త సరదాగా కూడా వుందామని నా రొటీన్ యాక్టివిటీస్‌ను కొంత మార్చుకున్నానంతే!" అన్నాడు.

శ్రీధర్‌ను చూసి ఈగో ఫీలై తాను అనవసర విషయాలను పట్టించుకుని కెరీర్‌ను నాశనం చేసుకుంటున్నానేమోనని వినోద్‌కి మనసులో కించిత్ బాధగా కూడా లేక పోలేదు. ఇలాంటి భావాలేవీ లేకుండా బుద్ధిగా చదువుమీద మనసు కాన్‌సన్‌ట్రేట్ చేసిన మహేష్‌ను చూస్తే కాస్త జలస్‌గా కూడా వుంది.

మహేష్ కూడా వయసులో వున్నవాడే కదా? మరి అమ్మాయిలతో స్నేహం, ప్రేమ లాంటి ఫీలింగ్స్‌ని కంట్రోల్ చేసుకుని ఎలా వుండగలుగుతున్నాడు? అదే విషయాన్నే మహేష్‌నడిగాడు.

కొద్దిక్షణాల మౌనం తర్వాత నవ్వుతూ చెప్పడం ప్రారంభించేడు మహేష్.

"మనం ఫస్టియర్‌లో వున్నప్పుడు నీతో అంతగా పరిచయం లేదు నాకు.

## అజయ్ అభిమాని

అజయ్ దేవ్‌గన్ అసలైన అభిమాని కాజోలేనట. 'కంపెనీ' హిట్టయ్యాక మొట్టమొదటగా అజయ్‌కి ఫోన్ చేసి కంగ్రాట్స్ చెప్పింది కాజోల్. 'నేను ఇంట్లో లేనప్పుడు నా అభిమానుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ అన్నిటికీ ఆమే సమాధానం చెబుతోంది. నేను ఏ సినిమాలో నటించాలో కూడా ఆమే నిర్ణయిస్తోంది' అని చెబుతున్నాడు అజయ్ దేవ్‌గన్.

అప్పుడు ఇంటర్‌లో నాతో కలిసి చదువుకున్న ఓ అమ్మాయితో స్నేహం ముదిరి అది మామధ్య ప్రేమగా మారింది. అంతవరకూ బ్రతుకును ప్రశాంతంగా ఈదుస్తూ వస్తున్న నాకు జీవితంలో ఇబ్బందులంటే ఎలా వుంటాయో అప్పుడర్థమైంది. ఆ అమ్మాయి కోసం రోజూ ఉదయం బంగారం లాంటి నిద్రను పాడుచేసుకుని పడక మంచి బలవంతంగా లేచి, నీట్‌గా షేవ్ చేసుకుని స్నానం చేసి అందంగా ముస్తాబై, బైక్‌మీద బయల్దేరి ఆ అమ్మాయి ట్యూషన్ దగ్గరో, ఇంటిదగ్గరో లేక కాలేజ్ దగ్గరో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఇక ఇంట్లో వున్నప్పుడు కూడా ఆ అమ్మాయి నుండి ఏ నిమిషంలో ఫోన్‌కాల్ వస్తుందోనని ఆతృతగా, టెన్షన్‌తో ఎదురుచూడాల్సి వచ్చేది. సాయంకాలం ఏ గుళ్లోనో లేక పార్కులోనో గంటల తరబడి టైం వేస్ట్ చేసి యాంగ్జయిటీతో వెయిట్ చేయాల్సి వచ్చేది. అంత హైరానా పడి కలుసుకున్న తర్వాత ఓ అరగంట కలిసి మాట్లాడుకుందామంటే ఎవరైనా చూసి మా ఇంట్లోనో, లేక ఆ అమ్మాయి ఇంట్లోనో చెబితే ఏం జరుగుతుందోనని భయపడాల్సొచ్చేది.

కాలేజీ ఎగ్గొట్టి మ్యాట్నీ షోలకో, ఐస్‌క్రీమ్ పార్లర్లకో వెళ్లాల్సి వచ్చేది. ఖర్చులు పెరిగి పాకెట్ మనీ కోసం ఇంట్లో పూటయాళ్లి అబద్ధాలను చెప్పాల్సి వచ్చేది. మన్నీ ఓ అమ్మాయి ప్రేమిస్తోందని ఫీలై మన ఈగోని సంతృప్తి పర్చుకుని కాలేజీమేట్సుకి గొప్పగా చెప్పుకోడానికి రోజంతా ఇన్ని ఇబ్బందులు పడాల్సివచ్చేది. అలా ఓ సంవత్సరం పాటు అఫైర్ కొనసాగించాక ఓరోజున మా ప్రేమ విషయం బయటపడి, ఆ అమ్మాయి పేరెంట్స్ మా ఇంటిపై పడి పెద్ద గొడవ చేసి, వెంటనే అమ్మాయిని కాలేజీ మాన్పించి ఎవరో అమాయకుడ్ని చూసి అప్పటికప్పుడు అర్జంటుగా పెళ్లిచేసి పంపించేశారు..." చెప్పడం ఆపి కాస్త బాధగా నిట్టూర్చాడు మహేష్.

"మీరిద్దరూ పెద్దలనెదిరించి మ్యారేజ్ చేసుకునుండొచ్చుగా?" అన్నాడు వినోద్, మహేష్ వెనుక ఇంత పెద్ద ప్రేమకథ వున్నందుకు ఆశ్చర్యపోతూ.

"లవ్‌లో థియరీకీ, ప్రాక్టికల్‌కూ మధ్య చాలా తేడాలుంటాయిరా వినోద్! ఈరోజుల్లో మనం ఇంజనీరింగ్ పూర్తిచేశాక కూడా ఉద్యోగాలొస్తాయన్న గ్యారంటీ లేదు. అలాంటిది ఓవైపు చదువుకుంటూనే మరోవైపు ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుని ఆర్థిక స్థోమత లేకుండా సంసారాన్నెలా నెట్టుకురాగలం? ఒకవేళ మనం ధైర్యం చేసి పెళ్లికి సిద్ధమైనా అమ్మాయిలకు ప్రేమించడంలో వున్న గుండెధైర్యం పెద్దలనెదిరించి పెళ్లిచేసుకోవడంలో వుండదు." అన్నాడు మహేష్.

తన భగ్నప్రేమను స్పోర్టివ్‌గా, ఈజీగా తీసుకుని నవ్వుతూ చెబుతున్న మహేష్‌ను "ప్రేమించిన అమ్మాయి దూరమైనందుకు నీకు బాధగా లేదేంట్రా?" అనడిగేడు వినోద్.

"బాధపడి చేసేదేముందిరా? నావల్ల ఆ అమ్మాయి చదువు అర్ధాంతరంగా ముగిసినందుకూ, మేమిద్దరం దారుణంగా విడిపోయినందుకూ కాస్త బాధగానే వున్నా, అనుభవంతో నేర్చుకున్న గుణపాఠంతో నేనిపుడు ఏ ఎఫైయిర్స్ లేకుండా చాలా ఫ్రీగా, ప్రశాంతంగా వుండగలుగుతున్నా. మార్నింగ్ టీరిగ్గా నిద్రలేవగలుగుతున్నా. వీధుల్లోనూ, పార్కుల్లోనూ, ట్యూషన్లు, కాలేజీల దగ్గరా, సినిమా హాల్సూ, ఐస్‌క్రీమ్ పార్లర్లలో పడిగాపులు కాయాల్సిన బాధలేదు. ఫోన్‌కాల్స్ కోసం కాచుకుని రిసీవ్ చేసుకోవాలన్న టెన్షన్ లేదు. ఏ యాంగ్జయిటీ లేకుండా శ్రద్ధగా మనసును చదువుపై కేంద్రీకరించగలుగుతున్నా" అంటూ రిస్ట్‌వాచ్‌లో టైం చూసుకుంటూ క్లాస్‌రూమ్ వైపు నడిచేడు మహేష్.

ప్రేమకోసం తాపత్రయ పడుతూ అందమైన అమ్మాయినెవర్నయినా లైన్లో పెట్టాలని ప్రయత్నిస్తూ, ఈమధ్య చదువును నిర్లక్ష్యం చేస్తున్న వినోద్‌పై మహేష్ చెప్పిన మాటలు చాలా ప్రభావాన్ని చూపేయి. మహేష్ అనుభవంతో పలికిన హితోక్తులు అంతర్మథనానికి దారితీశాయి.

కెరీర్... లవ్... ఈ రెండూ ఒకే ఒరలో యిమడని కత్తుల్లా అనిపిస్తున్నాయతనికి.

ఆలోచనలతో బుర్ర వేడెక్కిన వినోద్‌కు ఎదురుగా వున్న పుస్తకాల సొరుగులో 'లాల్ కితాబ్ రెమిడీస్' పుస్తకం కనిపించింది. రెగ్యులర్‌గా ఆస్ట్రాలజీ మేగజైన్స్ చదివే



